# అన్నపూర్ణ



**తన** ప్రవర్తన విషయమై ఆ ఇంట్లో చాటుమాటున గుసగుసల ద్వారా వెళ్ళగక్కబడుతున్న విమర్శలు, రచ్చకెక్కకముందే తానేదో ఓ నిశ్చయానికి వచ్చెయ్యాలనుకుంది అన్నపూర్ణ.

కానీ ఏ నిశ్చయానికీ రాలేని సందిగ్ధావస్థలో పడిందామె.

ఆ ఇంట్లో ఓ పాలేరుగా పనిచేస్తున్న రామయ్య, మళ్ళీ పెళ్ళిచేసుకోమని అదేపనిగా తనను ప్రోత్సహించకపోయినట్లయితే ఏ గొడవా లేకపోయుండేదనుకుంది అన్నపూర్ణ.

ఇంతకూ మళ్ళీ పెళ్ళి చేసుకోమని తనను ప్రోత్సహించడంలో వాడి ఉద్దేశ్య మేమిటి?

ఇరవై సంవత్సరాలైనా నిండకముందే భర్తృవియోగదుఃఖంతో తను కుమిలిపోతూండడం చూడలేక మళ్ళీ పెళ్ళి చేసుకోమని తనను ప్రోత్సహిస్తున్నాడా, లేక ఏదైనా స్వార్థం వాడి ప్రోత్సాహం వెనుక దాగిఉందా?

అన్నపూర్ణ ఆలోచించసాగింది!.....

వాడికి తనమీద మనసుందేమో!

తనను పెళ్ళి చేసుకోవాలనే తియ్యని వాంఛ వాడి కుందేమో!

మళ్ళీ పెళ్ళి చేసుకోడానికి తను సుముఖంగా ఉన్నట్లయితే— అప్పుడు వాడి వాంఛను బయటపెట్టాలనుకుంటున్నాడేమో!

అట్టివాంఛ, వాడికి ఉండడానికి కొంతవరకూ అవకాశం లేకపోలేదు.

రామయ్యతో అనిర్వచనీయమైన అనుబంధం తనకు చిన్నప్పటినుంచీ ఉంది. వాడూ, తనూ ఆ గ్రామ పాఠశాలలో అయిదవ తరగతి పాసయేటంతవరకూ ఎంతో అన్యోన్యంతో కలిసి మెలసి చదువుకున్నారు. ఆ తరువాత బీదరికం కారణంచేత రామయ్య చదువు పరిసమాప్తి నొందింది; ఆడజన్మ ఎత్తిన కారణంచేత పట్నంవెళ్ళి ఇంకా పెద్దచదువు చదివే యోగం తనకు తప్పింది!

విశేషమేమిటే అంటే తమ చదువులతోపాటు చిన్ననాటి తమ అనుబంధం కూడా అక్కడితో తెగిపోలేదు!

శాంతయ్యగారి పెద్ద కోడలుగా తను వారింటికి వెళ్ళకముందే శాంతయ్యగారింటికి ఓ పాలేరుగా రామయ్యను పంపేడా పరమేష్ఠి!

అంతకంటే ఉన్నతమైన పని రామయ్యకు లభ్యమవుతుందని తా నెన్నడూ అనుకోలేదు.

ఉన్నఊళ్ళో అంత గొప్పింటివారి సంబంధం— అందులోకీ అత్తపోరులేని సంబంధం కళ్ళ ఎదుట కనిపిస్తున్నప్పుడు— ఇక వేరే ఇంకో సంబంధంకోసం ప్రయత్నించడం అవివేకమనుకొని, శాంతయ్య కోరిన పదివేల రూపాయిల కట్నాన్ని ఇచ్చేటందుకు ఉన్న భూమినంతటినీ అమ్మేసి, తన వివాహాన్ని దివ్యంగా చేసేసి, హాయిగా చేతులు దులిపేసుకొని, దర్జాగా కన్ను మూసేసేడు తన తండ్రి! తన తండ్రి మరణించిన కొద్దికాలానికే తన తల్లికూడా తనువు చాలించేసింది!

శాంతయ్య పెద్ద కోడలుగా తను వారింట్లో ప్రవేశించిన మొట్టమొదటిరోజునే రామయ్య విషయంలో ఎలా ప్రవర్తించడమనే సమస్య ఉత్పన్నమయింది తనకు.

అందరిలాగే తనూ రామయ్యను ఓ పాలేరుగా భావించి, వాడిమీద అధికారం చెలాయిస్తున్నట్లయితే, తనపై ఎవ్వరికీ ఏవిధమైన అనుమానం కలుగకపోయి ఉండేది!

కానీ వాడిని తను ఓ ఆత్మబంధువులా భావించి ఎంతో అభిమానంతో చూస్తుండడం వల్ల తన ప్రవర్తన అనుమానాస్పదమైనదిగా తయారయింది.

అదీకాక బి. ఎ. పరీక్ష కెళ్ళడం చికాకనిపించడంచేత ఇంటో తీరుబడిగా కూర్చున్న తన మరిది వేణుగోపాల్‌ను, అతడి భార్య అయిన సుజాత తనమీదికి ఉసిగొల్పకపోయినట్లయితే, తా నింతగా మథనపడవలసిన అవసరం లేకపోయి ఉండేది!

తన భర్త బ్రతికున్న రోజుల్లో తననెంతో గౌరవంగా చూసేవాడు వేణుగోపాల్. ఆ తరవాత క్రమక్రమంగా తనపై అతడికి గౌరవం తగ్గిపోయింది! ఇందుకు అతడి భార్య చాలావరకూ దోహదం చేసింది!

రామయ్యకూ, తనకూ అవాంఛనీయమూ, అవమానకరమూ అయిన సంబంధ మున్నాదేమోనని అనుమానంతో, తనను అతినేర్పుగా సంస్కరించాలనుకున్నాడు వేణుగోపాల్! మొదట రామయ్యకు తగిన విధంగా బుద్ధి చెప్పాలనుకున్నాడు.

రామయ్య తనను అనిర్వచనీయమైన ప్రేమ భావంతో ఆరాధిస్తున్నాడనేది మాత్రం ఓ పరమసత్యం! అయితే ఆ ఆరాధన వెనకనున్న ఆ ప్రేమ తననుండి కోరేదేమిటో ఇంకా స్పష్టంకాలేదు!

**స్వార్థానికి పూర్తిగా అంకితమైన లోకం నిస్స్వార్థాన్ని అర్థం చేసుకోలేదు. పైగా శంకిస్తుంది. అంతటితో సరిపెట్టుకోలేక అవమానిస్తుందికూడా. మనసున్న వారికి ఇది రంపపుకోత. భరించలేనివారికి లోకంనుంచి నిష్క్రమించడం ఒక్కటే మార్గం అవుతుంది, మరి.**

మళ్ళీ పెళ్ళి చేసుకోమని వాడు తనకు నచ్చచెప్పకపోయినట్లయితే, వాడి ఆరాధన వెనుకనున్న ఆ ప్రేమ స్వభావం ఎటువంటిదని తను ఆలోచించవలసిన అవసరమే లేకపోయి ఉండేది.

ఇంతకూ అతిపరిమితమైన తన దాంపత్య జీవితానికి ప్రతిఫలంగా జన్మించిన తన ముద్దు బాబు భవిష్యత్తు గురించి తన కేవిధమైన ఆశా లేకపోయి ఉన్నట్లయితే, మళ్ళీ పెళ్ళి చేసుకోడానికి తా నింతగా సంశయించి ఉండేది కాదు!

తను మారు మనువు కంగీకరించే కులంలో పుట్టింది! అందుచేత తను మళ్ళీ పెళ్ళి చేసుకున్నా, అదో నేరంగా తన కులస్తులెవ్వరూ భావించరు.

కానీతనుమళ్ళీ పెళ్ళిచేసుకున్నట్లయితేనుమారు ఒక లక్ష రూపాయిల విలువచేసే ఆస్తికి వారసుడైన తన కుమారుడు నిర్భాగ్యుడవడమేకాక, వాడి భవిష్యత్తంతా అంధకారమయిపోతుంది! తన సుఖంకోసంతన కుమారుడిని కష్టాలపాలు చెయ్యడం ఎంతవరకూసమంజసమైన విషయం? తన మామగారి కుటుంబంతోనూ, వారి ఆస్తిపాస్తులతోనూ తను పూర్తిగా తెగతెంపులు చేసుకోడానికి సిద్ధపడితేనే తను మళ్ళీ పెళ్ళి చేసుకోడానికి వీలవుతుంది. తనతోపాటు కుమారుడిని కూడా తీసుకుపోతే వాడి కిక ఓ చిల్లిగవ్వయినా దక్కదు. ఇక పోతే తన కుమారుడికి ఆస్తిలో వాటా రావాలని తను ఆశించినట్లయితే, రక్తసంబంధాన్ని త్రెంచుకొని, వాత్సల్యాన్ని చంపుకొని నిర్దాక్షిణ్యంగా తన కొడుకును తన మామగారింట్లో వదిలేయవలసి ఉంటుంది! తన సుఖంకోసం తన బాబు ఉజ్జ్వలమైన భవిష్యత్తును తనంతట తానే నాశనం చెయ్యడం ఎంతవరకూ సమంజసమైన పని? ఆ విషయమై ఆవాళ బాగా ఆలోచించి ఆఖరికో నిశ్చయానికి వచ్చేసింది అన్నపూర్ణ! తన నోములపంటగా జన్మించిన బాబు భవిష్యత్తును ప్రకాశవంతం చెయ్యడం వినా ఇక రెండో ధ్యాస లేకుండా శేషజీవితాన్ని గడిపెయ్యాలనుకుంది!

అనా డకారణంగా తన మరిది రామయ్యను నిందించి దండించేడనే విషయం తెలిసేక కానీ మౌనంగా ఉండలేకపోయిం దామె!

## ఆకుండి
## నారాయణమూర్తి

గదిలో కూర్చొని భార్యదగ్గర బడాయిలు కొడుతున్న మరిది దగ్గరికి వెళ్ళి, అతనివేపొక సారి అసహ్యంగా చూసి, ఆ పక్కనే ఉన్న తోటి కోడలి ముఖంకేసి చూస్తూ, "చెల్లీ! నీ భర్త బడాయి కబుర్లకు ఉబ్బిపోయి పక్కతాళం వెయ్యడానికి నువ్వు పూనుకున్నట్లయితే, నీ భర్త నైతిక పతనానికి ఎప్పటికైనా నువ్వే కారకురాలి వవుతావు!" అంది అన్నపూర్ణ.

ఎందు కలా అన్నపూర్ణ అందో అర్థంకాక నివ్వెరపోయింది సుజాత.

భార్యముందు తన నవమానపరిచే విధంగా వదిన మాట్లాడినందుకు చాలా కుపితుడయేడు వేణుగోపాల్! "నైతికంగా ఎవరు పతనమైపోతున్నారో నాకు బాగా తెలుసు, వదినా! నన్ను అనవసరంగా రెచ్చగొట్టకు. రెచ్చగొట్టేవా దాని దుష్ఫలితాన్ని నువ్వే అనుభవిస్తావు!" అని హెచ్చరించేడు.

ఆ హెచ్చరికతో అన్నపూర్ణ కాస్త ఉద్రిక్తురాలయింది! "నీవల్ల ఒనగూరే ఏ దుష్ఫలితమైనా, ఆవిధాత ఈ దౌర్భాగ్యురాలి నుదుటిమీద లిఖించిన దుష్ఫలితంకంటే బాధాకరంగా ఉంటుందని నే ననుకోను! అయినా నువ్వు నన్ను చెయ్యగలిగే దేముంది గనక? మహా అయితే రామయ్యకూ నాకూ ఏదో నీచమైన సంబంధ ముందని ప్రచారం చేస్తావు! అంతేకదూ?" వేణుగోపాల్‌వేపు తీక్ష్ణంగా చూస్తూ అందామె.

పరమ శాంత స్వభావురాలని తా ననుకుంటున్న వదినేనా లేక ఈమె చండీదేవతా అనే సందేహం కలిగింది వేణుగోపాల్‌కు. ఆమె నేత్రాలలోంచి వెలువడుతున్న విస్ఫులింగాలు తనను భస్మం చెయ్యవుకదా? ఏదో అవ్యక్తమైన భీతి అతని హృదయాన్ని కంపింపచేసింది. ఓ నేరస్తుడులా వదినముందు తలవంచుకొని మౌనంగా నిలుచున్నాడు.

ఎంతో ధైర్యమైనవాడనుకున్న తనభర్త, తన కళ్ళఎదుట అలా తెల్లమొహం వెయ్యడం చూసి సహించలేకపోయింది సుజాత. అన్నపూర్ణవేపు కోపంగా చూస్తూ, "అతను తలుచుకుంటే ఏమయినా చెయ్యగలరు. పోనీకదా అని దయదలచిఊరుకుంటున్నారు. అతనేగాని పూనుకుంటే ఎంతోసేపు పట్టదు నిన్నూ, నీకొడుకునీ ఈ ఇంట్లోంచి తగిలెయ్యడానికి!" అంది సుజాత ఉచితానుచిత జ్ఞానశూన్యురాలై.

సుజాత అంతకటువుగా మాట్లాడుతుందనుకోలేదు అన్నపూర్ణ. అందుకు చాలా నొచ్చుకొని, "చెల్లీ! నువ్వు నాలాగే ఈ ఇంటి











## అన్నపూర్ణ

కోడలివి. ఇంతో అంతో చదువుకున్నదానివి! భర్తృవిహీన అయిన ఈ అక్కయ్యతో మాట్లాడవలసే తీరిదేనని నువ్వనుకుంటున్నట్లయితే, ఇక నీతో ఇంతకంటే అధికంగా నేను మాట్లాడను! నేనూ, నా పసిబాబూ ఈ ఇంట్లో ఉండడంవల్ల నీకేమయినా బాధగా ఉన్నట్లయితే చెప్పు; ఇక ఒక్క క్షణంకూడా ఈ ఇంట్లో ఉండకుండా నా బాబుతోసహా ఎక్కడికైనా వెళ్ళిపోతాను'' అందన్నపూర్ణ రుద్ధకంఠంతో.

"ఊహు! అదికాదు నేననేది! నా ఉద్దేశ్యం ఏమిటంటే.. నా ఉద్దేశ్యం....'' ఏదో చెప్పాలనుకొని చెప్పలేక సుజాత తిక్కుతూ ఉంటే. . .

''ఆ రామయ్య నేరం చేసేడు కాబట్టే కొట్టేను!'' అని విషయాన్ని మారుస్తూ అన్నాడు వేణుగోపాల్.

''వాడు చేసిన నేరమేమిటో తెలుసుకోవాలనే కుతూహలం నా కిప్పుడు లేదు, వేణూ! వాడు చేసిన నేరం ఎటువంటిదయినప్పటికీ వాడిని కొట్టే అధికారం నీ కెంతమాత్రం లేదు! బి. ఎ. వరకూ చదువుకున్నందువల్ల నువ్వు పొందిన సంస్కారం ఇదే అయితే— మా నాన్నగారు చేసిన పెద్ద పొరపాటల్లా నిన్నింత వరకూ చదివించడమేనని నిస్సంకోచంగా చెప్పగలను! రామయ్య మంచివాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే నీ చెయ్యి దురుసుతనానికీనాడు తగినశాస్తి జరిగుండేది!'' అం దన్నపూర్ణ ఆవేశంతో.

అన్నపూర్ణ అలా ఆవేశంతో అనేసరికి సుజాత ఉక్రోషంతో ఉద్విగ్నురాలయింది! "భవిష్యత్తులో ఎప్పుడైనా పొరపాటున నా భర్తని రామయ్య నేమయినా అంటే, వాడిచేత తగిన శాస్తి చేయిస్తానన్నమాట! నీకు పుణ్యముంటుందక్కా! అంతపని చేయించకు! నీకిష్టంలేకపోతే మేముభయులమూ ఈఇంట్లోంచి పోతాము. అంతేకాని ఇంట్లోఉన్న నౌకరు వెధవచేత అవమానింపబడి దండింపబడడానికి మేము సిద్ధంగాలేము!'' అంటూ చ్రరున వెళ్ళిపోయిం దక్కడనుంచి.

''నాన్న ఊరికెళ్ళబట్టి ఇవాళ ఇంతటితో సరిపోయింది. అతనే ఇవాళ ఇంటి దగ్గరున్నట్టయితే అటో ఇటో తేల్చేసుండేవాడివి'' అంటూ భార్య వెళ్ళిపోయినవేపే వేణుగోపాల్ కూడా వెళ్ళిపోయేడు.

అన్నపూర్ణ నేత్రాలు అశ్రుపూరితమయేయి. తన తలను రెండు చేతులతోనూ పట్టుకొని, ''హే భగవాన్! నేను చేసిన ఏ మహాపాపానికి నన్నిలా శిక్షిస్తున్నావు?'' అంటూ సోఫాలో కూలబడింది.

అంతట్లో కుమారుడి ఏడుపు గదిలోంచి వినిపించిం దామెకు. ఆత్రంగా సోఫాలోంచి

లేచింది. తన బాబు పెద్దవాడయేటంత వరకూ ఎన్నికష్టాలనైనా సహిస్తూ జీవించవలసి ఉంటుందనుకొని తన గదిలోకి వెళ్ళిపోయిం దామె.

* * * *

అవకాశం వచ్చినప్పుడెల్లా రామయ్యను అవమానిస్తూ తద్ద్వారా అన్నపూర్ణలో మానసికమైన అశాంతిని రెచ్చగొట్టడానికి తగిన ప్రణాళికను తయారుచేసేడు వేణుగోపాల్!

ఏనాడైతే శాంతయ్య పెద్దకూతురైన రవణమ్మ తన సంతానంతోసహా పుట్టింటికి ఏతెంచిందో, ఆనాడే వేణుగోపాల్ తన ప్రణాళికకు ప్రారంభోత్సవం చేసేడు. తమ్ముడి ప్రణాళికను మహోత్సాహంతో సమర్థించింది రవణమ్మ.

అభూతకల్పనలను పరమ సత్యాలుగా ప్రచారం చేసే నేర్పుగల రవణమ్మ ద్వారా అన్నపూర్ణ శీలానికి కళంకమాపాదించబడింది!

తన విజ్ఞానాన్నంతటినీ వినియోగించి, అన్నపూర్ణకూ రామయ్యకూ గల సంబంధం, యజమానురాలూ పాలేరుకూ గల సంబంధం వంటిదికాదనీ, అది చాలా నీచమైన సంబంధమనీ సహేతుకంగా తోటి అమ్మలక్కల ఎదుట వివరించేటందుకు పూనుకుంది సుజాత.

అవాంఛనీయమూ, అవమానకరమూ అయిన ఈ ప్రచారం శాంతయ్య చెవులలోకూడా పడింది. మొదట నమ్మలేకపోయేడు. ఎందుచేతనంటే అన్నపూర్ణపై అతనికి ఎంతోమంచి అభిప్రాయముంది. ఎంతో చిన్నవయస్సులోనే భర్తృవిహీన అయినప్పటికీ, భరింపశక్యంగాని దుఃఖాన్ని దిగమింగుకుంటూ తమ యింటి పెద్ద ఆడదిక్కుగా తన బాధ్యతలను తాను ఎంతో శ్రద్ధగా సక్రమంగా నిర్వహించుకుపోతున్న అన్నపూర్ణలో అతనికేదోషమూ కనిపించలేదు. అదికాక ఏపని చేసినా అన్నపూర్ణ గోప్యంగా చెయ్యదని అతని నమ్మకం! ఇక పోతే రామయ్య ప్రవర్తనపట్ల కూడా అతనికే విధమైన దురభిప్రాయం లేదు. రామయ్య ఏనాడైతే తమయింట్లో పాలేరుగా ప్రవేశించాడో అనాటినుంచీ తన విధిని తాను నిర్వర్తించడంలో ఏమాత్రం నిర్లక్ష్యాన్ని ప్రదర్శించకుండా ఎంతో భయభక్తులతో తనదగ్గర మెలగుతున్నాడు. కొద్దోగొప్పో అక్షరజ్ఞానం, ఇంగితజ్ఞానం గల రామయ్య, తిన్న యింటి వాసాలు లెక్కపెట్టేటంత కృతఘ్నతాభావంతో ప్రవర్తిస్తున్నాడని అంటే— అది అంత నమ్మదగిన విషయంగా భావించలేకపోయేడు శాంతయ్య.

కానీ రవణమ్మ, వేణుగోపాల్, సుజాత కలిసి ఆదేపనిగా అతి బలవంతంగా అతని తలకెక్కించిన ఆ విషం దాని పనది చెయ్యసాగింది!

పిల్లడిని తమయింట్లో ఉంచేసుకొని అన్నపూర్ణను తగిలేస్తేనో?

ఇంతకూ నేరం రుజువుకాకుండా తానాపని చేస్తే భగవంతుడి దృష్టిలో తను నేరస్తు





తన చిన్నపిల్లవాడిని గురించి ఆమె ఎంతో గర్విస్తుంది. అతడు రూపములోను, చదువులోను-ఎంతో చక్కగా వుంటాడు. అతని బట్టలు ప్రతి రోజు ఎంతో తెల్లగా-టినోపాల్ వల్ల వుంటాయి.




ఉతుకున కడిగేటప్పుడు, కొద్ది టినోపాల్ వేస్తే, షర్టులు, ట్రౌజర్లు, చీరలు, ఫ్రాకులు, దుప్పట్లు – మీ అన్ని తెల్లటి బట్టలకు ఎంతో అద్భుతమైనవ్యక్తీకరణ కలుగుతుంది. అయితే, ... అందమైన తెల్లటి బట్టలకొరకు ప్రతిరోజు టినోపాల్ నే వాడండి! ప్రతిచోట అందమైన బట్టలను ధరించువారు టినోపాల్ నే వాడతారు. టినోపాల్ ఆధునిక సైంటిఫిక్ పద్ధతి ప్రకారము తెల్లదనము నిచ్చును...అది ముఖ్యముగా నూలు బట్టలకు అత్యధికమైన తెలుపుదనము నిచ్చును మరియు టెరిలీన్, సిల్కు, వూల్ తదితర బట్టలకు ఏ విధమైన హాని కలుగజేయదు.

టినోపాల్, జె.ఆర్. గైయిగి
ఎస్.ఎ. బాజిల్, స్విట్జర్లెండ్‌వారి రిజిష్టరు
చేయబడిన ట్రేడ్ మార్కు.

సుహృద్ గైయిగి లిమిటెడ్,
పి. ఒ. బాక్సు 965,
బొంబాయి-1. బి. ఆర్.

Shilpi SGT-49 Tel.

డవడా? పాపభీతి శాంతయ్యను భయపెట్టింది!

పోనీ రామయ్యను మానిపించేస్తేనో?

ఏకారణం చూపించి మానిపించెయ్యడం?

వాడి ప్రవర్తన బాగులేదనే కారణంచేత వాడిని వెడలగొడితే, దుశ్శీలగా అభివర్ణింప బడుతున్న అన్నపూర్ణను కూడా వాడితోపాటే ఇంట్లోంచి వెడలగొట్టడం సబవైన పని! ఏం చెయ్యడం?

ఏం చెయ్యడమో శాంతయ్యకు పాలు పోలేదు.

తమ్ముడిగదిలో కూర్చొని, తమ్ముడితోనూ, తమ్ముడి భార్యతోనూ ఏవో విషయాలు చర్చిస్తున్న రవణమ్మ దగ్గరికి వెళ్లి "అన్నపూర్ణలో నిజంగా దోషముందంటావా, రవణమ్మా?" అని మెల్లగా అడిగేడు శాంతయ్య.

గొంతుక సవరించుకొని, "ఎంత సేపూ దేశసేవ, రాజకీయాలు, వ్యవసాయం, ధనార్జన ఈ విషయాలతో సతమతమయే నీకు స్వంత యింట్లో జరుగుతున్న అరాచకాన్ని తెలుసు కొనేటందుకు అవకాశం, తీరుబడి లేకపోవడం అసహజమైన విషయంకాదులే! నీ పెద్ద కోడలు మీద మా ఎవ్వరికీ ఏవిధమైన ద్వేషమూ లేదు. కానీ వున్న యథార్థాన్ని చెప్పి నప్పుడు, ఏదో ద్వేషాన్ని మనసులో ఉంచుకొని చెప్పినట్టుగా నువ్వు భావించేటందు కవకాశం లేకపోలేదు. మనది మారు మనువున కంగీక రించే కులమవడంచేత, స్త్రీ పునర్వివాహానికి మన కులంలో ఏవిధమైన ఆక్షేపణా లేదు. వదినకంతగా ఆ రామయ్య మీద మనసున్నట్ల యితే, మనతో తెగతెంపులు చేసుకొని హాయిగా ఆ రామయ్యను పెళ్లి చేసుకోవచ్చుగా! అందుకు మన అభ్యంతరమేముంటుంది గనక? మన యింట్లో ఉంటూ, మన కూడు తింటూ, కడుపు కక్కూర్తికి మనయింట్లో పాలేరుగా పని చేస్తున్న ఆ రామయ్యగాడితో నీచమైన సంబం ధాన్ని కలిగి ఉండడమనేది ఎంతమాత్రం క్షమించరాని నేరం!" అంది రవణమ్మ.

"ఇంతకీ ఆ రామయ్యతో దానికి నీచమైన సంబంధమున్నాదనడానికి బలమైన సాక్ష్య మేదయినా వుందా?" నిదానంగా ఆలోచించి అడిగేడు శాంతయ్య.

ఆ ప్రశ్నకు సమాధానం చెప్పడం తనవంతు పనిగా భావించింది సుజాత! "ఇటువంటి నేరారోపణలకు ప్రత్యక్ష సాక్ష్యమంటూ ఏదీ వుండదు, మావయ్యగారూ! కానీ బలవత్తరమైన ఆధారాలు మాత్రం ఉంటాయి! ఆమె రామయ్యను ఓ పాలేరుగా కాకుండా ఓ ఆత్మ బంధువులా చూస్తుండడమే మా యీ ఆరోపణకు మొదటి ఆధారం! ఇంట్లో ఏమి చేసుకున్నా వాడికి పెట్టకుండా తను తినదు. ఇంకో విశేషం ఏమిటే అంటే ఆ రామయ్య గాడు ఆమెను 'నువ్వు నువ్వు' అని అతిచనువుగా ఏకవచనంలోనే సంబోధిస్తూ వుంటాడు! వాడేదయినా తప్పు పని చేసినప్పుడు మేమెవర మైనా వాడిని చీవాట్లేసినట్లయితే ఆమె సహించలేదు. పైగా వాడి తప్పేమీ లేదన్నట్లు వాడిని వెనకేసు కొని రాడానికేమీ సంకో చించదు! ఆమధ్య మీరు హైదరాబాదు వెళ్ళిన రోజుల్లో ఓనాడు—" అని సుజాత చెప్పబో తూంటే వేణుగోపాల్ కలుగజేసుకొని—

"వాడిని వెనకేసుకొచ్చి నన్నూ, సుజాతనూ ఎంత అవమానించాలో అంతా అవమానిం చింది!" అన్నాడు.

"ఎందుకు?" అనడిగేడు శాంతయ్య ఆశ్చర్యంతో.

"సినీమా చూడడానికి నేనూ సుజాతా పట్నం వెళ్ళాలనుకున్నాము. బండి సిద్ధం చెయ్యమని వాడితో చెప్పేను. ఆ పోతగొట్టు వెధవ ఏమన్నాడో తెలుసా? 'మొన్ననే కదా చూసొచ్చేరు? మళ్లీ ఇవాళెందుకు? అయినా ఇలా సినీమాలకూ విలాసాలకూ కాలాన్ని దుర్వినియోగ పరచకపోతే శ్రద్ధగా చదివి ఆ బి. ఎ. పూర్తిచెయ్యకూడదూ?' అని నాకు హితోపదేశం చెయ్యడానికి సాహసించేడు. దానితో నాకొళ్ళుమండి రెండు తగలనిచ్చేను వాడి కొవ్వు కరిగిపోయేలా! ఆ పోతగొట్టు వెధవను నేను కొట్టడం ఓ మహానేరమన్నట్లు వదిన నన్ను నిందించి, వాడి అవిధేయతను సమర్థించింది. అంతటితో ఊరుకోలేదు. మరెప్పుడైనా వాడిని నేను దండిస్తే, వాడిచేత అందుకు తగినశాస్తి చేయిస్తానని కూడా హెచ్చరించింది!" వేణుగోపాల్ ఈ విషయం చెపుతున్నప్పుడు అన్నపూర్ణ ఆ గది ద్వారం ప్రక్క నిలబడి ఉంది! ఈ సంగతిని ఆ గదిలో ఉన్న ఎవ్వరూ గమనించలేదు.

"ఇలాంటివే ఈమధ్య చాలా సంఘటనలు ఈ ఇంట్లో జరిగేయి. వీటన్నిటి ఆధారంగానే ఆమెకూ, రామయ్యకూ నీచమైన సంబంధ మున్నాదని మేము గ్రహించేము!" అంది సుజాత.

శాంతయ్య కొద్ది క్షణాలసేపు నిదానంగా ఆలోచించి, "ఇంతకీ మన అన్నపూర్ణ రామ య్యను అభిమానిస్తున్నాదో, ప్రేమిస్తున్నాదో, కామిస్తున్నాదో మీలో ఎవరైనా చెప్పగలరా?" అనడిగేడు అందరివేపూ ప్రశ్నార్థకంగా చూస్తూ.

శాంతయ్య ప్రశ్న వాళ్లెవరికీ అర్థంకాకపోడం చేత ఒకరి ముఖాలు ఒకరు చూసుకోసాగేరు. ఆ సమయంలో అన్నపూర్ణ ఆ గదిలోకి ప్రవే శించి, "మామగారూ! మీరువేసిన ప్రశ్న నాకు సంబంధించినది కాబట్టి, దీనికి నేను సమా ధానం చెప్పడం అనుచితమనుకోను!" అని కొంచెంసేపు ఊరుకొని— "నేను రామయ్యను మనస్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను! నా యీ కొడుకుపై నాకుగల ప్రేమ ఎంత నిష్కల్మష మైనదో— రామయ్యపై నాకు గల ప్రేమ





డాక్టర్ వృత్తి చేయండి !



ఇంటో కూర్చొని పోస్టల్ ట్యూషనుద్వారా ప్రభుత్వంచే పరిగణింపబడిన సంస మంచి హోమియోపతిలో మూడు, అత్యున్నతమైన డిగ్రీలు M.D.H., M.Sc. (Homoeo) Gold Medalist, పొందండి. పేరు, డబ్బు గడించండి. ఉచిత ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి.

INDIAN HOMOEOPATHIC COLLEGE,
(W.A.P.) P.B. 89, Jullundur City.




ఒక గ్లాసు...
ఎంబ్రోసియా
పండ్లరస పానీయం
నూతన శక్తినిస్తుంది!
నేడే కొనండి!! *

తయారుచేయువారు :
ఎంబ్రోసియా క్యానింగ్ ఎంటర్‌ప్రైసెస్.
విజయవాడ-3.



## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, సరియైన వర్యముగురించిన్నీ మీరు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరమున్నూ, సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీ లాగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభ నష్టములు జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయములో హెచ్చుతగ్గులు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ ద్రవ్యలాభము మొదలగు వానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1—25 న. పై. లకు మాత్రము వి.పి. గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం.) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయువిధానంకూడ తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగాలేనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

**Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (A.W.P.) P.B. 86, Jullundur City.**





# అన్నపూర్ణ

కూడా అంత విశృంఖలమైనదే! ఈ కుటుంబాని కిది కళంక మాపాదించే విషయమని మీరు భావించినట్లయితే, మీరు విధించే ఏ శిక్షనైనా సంతోషంతో అనుభవిస్తాను!" అని రుద్ధకంఠంతో అని అశ్రుపూరిత నయనాలతో అక్కడినుంచి వెళ్ళిపోయింది.

అన్నపూర్ణ అలా అంటుందని ఎవరూ ఊహించలేదు. అందుచేత అంతా నిర్ఘాంతపోయేరు!

• • •

"రామయ్యా! నీ కనేక పర్యాయాలు చెప్పేను, నువ్వు కూర్చోవలసిన స్థలం ఈ గదిదగ్గర కాదు; వీధి గుమ్మంలోనని! కానీ ఈ యింటి ఆత్మబంధువులా ఎప్పుడు చూసినా మా వదిన గది దగ్గరే తచ్చాడడంలోగల మర్యాదా ఏమిటో నాకు బోధపడలేదు!" అన్నాడు వేణుగోపాల్.

"పిల్లడిని ఆడిస్తూ నన్నిక్కడ కూర్చోమన్నారు మీ వదిన" అంటూ లేచి నిలబడి పిల్లడిని చంకకెత్తుకున్నాడు రామయ్య.

"ఓహో! ఇది ఆవిడగారి ఆజ్ఞన్నమాట? ఇక నోరిప్పడానికీ యింట్లో ఎవ్వరికీ అధికారం లేదు. అసలు నిన్ను మేము పాలేరుగా పెట్టుకున్నది ఆమెగారి సుపుత్రుడిని ఆడించడానికే కదామరి!"

"వేణుబాబూ! ఈపని నేను చెయ్యకూడదా" అనడిగేడు రామయ్య.

"ఎందుకు చెయ్యకూడదు? అందులోకీ నువ్వు! ఈ ఇంట్లో మేమంతా ఉన్నప్పటికీ తనకొడుకుని ఆడించడానికి నిన్నే ఆమె ఎందుకెన్నుకుందో నేను గ్రహించేనులే! మేమెవరమూ ఆమె కొడుకుని వాత్సల్యంతో చూడమనీ, నువ్వయితే ఓ కన్నకొడుకుని చూసినట్లుగా ఎంతో వాత్సల్యంతో చూస్తావని ఆమె నమ్మకం!"

ఆ ఎత్తిపొడుపులోగల నీచాతినీచమైన వ్యంగ్యం రామయ్య ఆత్మాభిమానాన్ని గాయపరిచింది. వేణుగోపాల్‌వేపు తీక్ష్ణంగా చూస్తూ, "వేణుబాబూ! మహాత్మురాలైన మీ వదిన నీ కే మపకారం చేసిందని ఆమెపట్ల తగని ద్వేషాన్ని పెంచుకుంటున్నావు?" అనడిగేడు.

వేణుగోపాల్ ముఖం కోపంతో ఎఱ్ఱబడింది. పళ్ళు పటపటకొరుకుతూ, "నోర్ముయ్ వెధవా! మా వదినంటే నాకు ద్వేషమని నీతో ఎవరన్నారురా?" అనడిగేడు.

"ఎవరూ అనలేదు. కానీ తమ ప్రవర్తనవల్ల ఈ పరమసత్యాన్ని తెలుసుకున్నాను!" అని ముక్తసరిగా జవాబిచ్చేడు రామయ్య.

"యూ ఇడియట్! ఏమిట్రా పేలుతున్నావ్? నా ప్రవర్తనవల్ల నువ్వు తెలుసుకున్న పరమసత్యంకంటే నీ ప్రవర్తనవల్ల నేను తెలుసు

కున్న అసహ్యకరమైన సత్యమొకటుందిరా! మా వదినకూ, నీకూగల సంబంధమేటువంటిదో నాకు తెలియదనుకోకు!" అని వేణుగోపాల్ అనేసరికి రామయ్యముఖం కోపంతో జేవురించింది.

కోపాన్ని అణచుకొనేటందుకు ప్రయత్నిస్తూ, "వేణుబాబూ! నేనుకూడా నీలాగే ఆత్మగౌరవంగల మనిషి నన్న సంగతి మరిచిపోకు! నన్ను అనవసరంగా నిందించి దండిస్తే ఇహనేను ఎంతమాత్రం సహించను! ధనాభావంచేత నేను నీలాగ కాలేజీలో చదవలేకపోయినా, ప్రపంచజ్ఞానాన్ని ప్రసాదించే తెలుగు పుస్తకాల నెన్నింటినో చదివేను! నీ మాటల్లోని వ్యంగ్యాన్ని నేను అర్థం చేసుకోలేననుకోకు. నన్నో మూర్ఖుడిక్రింద జమకట్టి నోటికొచ్చినట్లల్లా వాగకు!" అన్నాడు రామయ్య.

వేణుగోపాల్ విపరీతమైన కోపంతో ఊగిపోతూ, "రాస్కెల్! ఇప్పుడు నోటికొచ్చినట్లల్లా వాగుతున్న దెవడురా?" అంటూ చేతిలోవున్న లాఠీతో రామయ్యను కొట్టడానికి సిద్ధపడ్డాడు.

* * * *

ఆదెబ్బనుండి తప్పించుకోడానికి రామయ్య కాస్త పక్కకు తిరిగేసరికి ఆలాఠీ వాడి చంకలో ఉన్న అన్నపూర్ణ కొడుకు తలమీద పడింది! రక్తం ఫస్న బయటకు చిమ్మింది.

ఆపసివాడి తలపై నుండి స్రవిస్తున్న రక్తాన్ని చూసేసరికి రామయ్య వివేకశూన్యుడై వేణుగోపాల్ పొట్టమీద బలంగా ఓతాపు తన్నేడు. ఆ తాపుకి వేణుగోపాల్ రెండు గజాల దూరం తుల్లిపోయి వెల్లకిలా పడ్డాడు. తలబాగా బొడిపి కట్టింది! "అమ్మబాబోయ్! రామయ్య నన్ను చంపేస్తున్నాడ"ని ఓగావుకేక పెట్టేడు వేణుగోపాల్.

ఆ కేక విని అన్నపూర్ణ ఎంతో ఆందోళనతో అక్కడికి వచ్చింది. క్రిందపడివున్న మరిదిని లేవనెత్తి, ఏమిటిదన్నట్టు రామయ్యవేపు ప్రశ్నార్థకంగా చూసింది.

బాధతో ఏడుస్తున్న బాబును అన్నపూర్ణ చేతికందిస్తూ, "ఈ పసివాడికి తగలవలసిన దెబ్బకాదమ్మాయిది! జాప్యం చెయ్యకుండా ఏదైనా మందుపెట్టి కట్టుకట్టు!" అన్నాడు. రామయ్య.

బాబు తలమీది గాయాన్ని చూసేసరికి కొది క్షణాలసేపు అన్నపూర్ణ కొయ్యబారిపోయింది.

* * *

రామయ్యను నోటికొచ్చిన విధంగా తిట్టసాగేరు అక్కడ గుమిగూడిన వాళ్ళంతా.

అప్పుడక్కడ అన్నపూర్ణలేదు.

శాంతయ్య అక్కడున్నాడుగానీ మౌనంగా కూర్చున్నాడు, ఈ అభియోగంలో రామయ్యతోపాటు తన కొడుకు కూడా నేరస్తుడవుతాడా కాదా అని ఆలోచిస్తూ.

"పోలీసు రిపోర్టు ఇచ్చేయండి! తెగు బలుగుతుందీ వెధవకి!" ఇది కరణంగారి సలహా.

"పోలీసు రిపోర్టూ ఆ యవ్వారం బోల్డు ఔడదనెద్దూ? స్తంభానికిరిచికట్టి ఒళ్ళు సిదగబొడిచేసి పొమ్మంటేసరి. అదేయ్‌యాడికి లగిన సిచ్చ!" ఇది మునసబు నాయుడుగారి సలహా.

ఇదే ధోరణిలో చాలామంది తమ సలహాలను అయాచితంగా వెలిబుచ్చేరు.

"పిడితోపాటు ఈ ఇంట్లోవున్న ఇంకోళ్ళని కూడా శిక్షించడం న్యాయం!" అని వేణుగోపాల్ అనేసరికి శాంతయ్యకు కాస్త కోపం వచ్చింది.

కొడుకువేపు తీక్ష్ణంగా చూస్తూ, "నువ్వు చెప్పింది నిజం! రామయ్యతోపాటు ఈ ఇంట్లో వున్న నువ్వుకూడా యీ అభియోగంలో శిక్షార్హుడవే! రామయ్యను శిక్షించినట్లయితే నిన్ను కూడా శిక్షించడం ఏవిధంగా ఆలోచించినా న్యాయమనిపిస్తోందినాకు! నిన్ను శిక్షించడం నాకిష్టంలేదుగాబట్టి, రామయ్యను కూడా క్షమిస్తున్నాను!" అని శాంతయ్య గంభీరంగా అనేసరికి అంతా నిర్ఘాంతపోయేరు.

అదేసమయంలో అన్నపూర్ణ అక్కడికివచ్చి "రామయ్యను క్షమించడం నాకెంతమాత్రం ఇష్టంలేదు. ఈ సందర్భంలో మీరువాడిని క్షమించినట్లయితే నేనిక ఈ ఇంట్లో ఉండలేను! చిన్న యజమాని అయిన వేణుబాబుని తన్నడమనేది సామాన్యమైన నేరం కాదు!" అని కొంచెంసేపు మౌనంగా ఊరుకొని బొంగురుపోతున్న కంఠకాన్ని సవరించుకొని, "రామయ్యా! సేవాధర్మాన్ని విస్మరించి ఈ ఇంట్లో ఓ సేవకుడిగా ఉండడాని కవసరమయే అర్హతను ఈనాటితో పోగొట్టుకున్నావు! ఇవాళ్టితో నీకూ ఈఇంటికీ సంబంధం తెగిపోయింది. ఇక ఎన్నడూ ఈ ఇంటి గడపెక్కకు. మమ్మల్నందరినీ మరిచిపో. ఇకఒక్క క్షణమైనా ఇక్కడ నిలబడకుండా వెంటనే వెళ్ళిపో!" అని ఆజ్ఞాపించి పొంగివస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుంటూ తన గదివేపు గబగబా వెళిపోయిందన్నపూర్ణ.

అన్నపూర్ణ తీర్పుకి అంతా నిర్ఘాంత పోయేరు!

రామయ్యను అన్నపూర్ణ మెచ్చుకొంటుందని భావించిన వాళ్ళంతా దిగ్భ్రాంతి చెందేరు!

స్వయంగా అన్నపూర్ణే తనకి శిక్ష విధిస్తుందని ఊహించని రామయ్య నిశ్చేష్టుడై కొయ్యబారిపోయేడు కొద్దిక్షణాలసేపు! ఆ తరువాత ఎలాగో తేరుకొని అన్నపూర్ణ తనకీ శిక్ష విధించడానికి కారణం, ఆమె హృదయంలోని తనపై గల నిష్కళంకమైన ప్రేమభావమేనని గ్రహించి, అశ్రుపూరిత నయనాలతో దుఃఖభూయిష్ఠమైన ఈ ప్రపంచంలోకి నిశ్శబ్దంగా వెళ్ళిపోయేడు.

తనకళ్ళయెదుట అదేపనిగా రామయ్య నిత్యం అవమానింపబడుతుండడం చూడలేక, తనను మనస్ఫూర్తిగా ఆరాధించే రామయ్యను— అన్నపూర్ణ తనకు తానుగా దూరం చేసుకుందనే కఠోరమైన సత్యాన్ని ఒక్క శాంతయ్య మాత్రమే గ్రహించగలిగేడు! ★



నంది (కంచిలోని కైలాసనాథ ఆలయ శిల్పం) ఫోటో—ఎస్ ఆర్. డి. మూర్తి (మద్రాసు-4)